PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 137 | 02 బుధవారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

# "అవికా" సాఫ్ట్ బాల్ లో కేక

- అండర్ 15 సాఫ్ట్ బాల్ ఆసియా కప్పు కు మంగంపేట బిడ్డ,,,
- ఆసియా కప్ కు ఇండియా తరపున ఎంపికైన లావులూరి అవికా రాయ్,,,
- హర్షం వ్యక్తం చేసిన ఏపీ మరియు కడప సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు,,,
- గ్రామీణ ప్రాంతం నుండి దేశానికి ప్రాతినిధ్యం,,

ఏపీ బ్యూరో(ప్రజా సీమ)

గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడలలో అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చు అని, అందుకు కావలసింది కష్టపడే మనస్తత్వం, ప్రతిభ చూపే అవకాశం మాత్రమేనని మరోసారి నిరూపితమయింది. ఏపీ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రోత్సాహం, కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసి యేషన్ సహకా రంతో అక్టోబర్ 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు చైనాలో జరిగే 8వ అండర్ 15 సాఫ్ట్ బాల్ ఆసియా కప్ టోర్నమెంట్ లో పాల్గొని భారత జట్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం మంగంపేటకు చెందిన లావులూరి అవికా రాయ్ ఎంపికవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగంపేట ఏపీఎండిసి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న అవికా ఇటీవల మహారాష్ట్ర మరియు మధ్యప్రదేశ్ లో జరిగిన ఎంపికలలో సత్తా చాటి ఆసియా కప్ లో పాల్గొనే జట్టులో స్థానం సంపాదించింది. ఇండియన్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ వద్దనుండి అధికారిక ప్రకటన రావడంతో అవికా తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, కోచ్ లు, అసోసియేషన్ లు హర్షం వ్యక్తం చేశారు. మిగతా



# తదుపరి అమెరికా అధ్యక్షుడు ఎవరు?

- తెరపైకి రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు
- ఇప్పుడే అలాంటి చర్చ అవసరం లేదన్న ట్రంప్

వాషింగ్టన్,సెప్టెంబర్1ప్రజా సీమ

అమెరికా తదుపరి అధ్యక్షుడిగా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేరు తెరపైకి వస్తున్న వేళ డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2028 ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో పోటీచేసే అవకాశాలపై మాట్లాడిన అగ్ర రాజ్య అధ్యక్షుడు.. ఆ విషయమై ఇప్పుడే చర్చ అక్కర్లేదని సమాధానాన్ని దాటవేశారు.

...మిగతా 2 లో...



# జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ

- ధరలు మోత మోగిస్తుంటే..వృద్ధి ఎలా సాధ్యం
- ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్1ప్రజా సీమ:

భారత దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించిందన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలపై రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. అవన్నీ ప్రచారార్భాటమేనని కొట్టిపారేశారు. గణంకాల గారడీతో మోదీ ప్రభుత్వం ప్రజ లను భ్రమల్లో ముంచెత్తు తోందని ఎంపీ జైరాం రమేశ్ ఆరోపించారు.

...మిగతా 2 లో...



# ఎన్నికలు ఎప్పుడైనా కూటమిదే విజయం...

- గత ప్రభుత్వం పరిశ్రమలు రాకుండా అడ్డుకుంది
- స్థానిక ఎన్నికల్లోనూ కూటమిదే విజయం
- ఓటమి భయంతోనే గొడ్డలి పార్టీ ఏకగ్రీవాలు వద్దంటోంది
- నర్సాపురం పేదల సేవలో ప్రజా వేదిక సభలో చంద్రబాబు



నర్సాపురం, సెప్టెంబరు1 ప్రజా సీమ

పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు సమ ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 31 ఏళ్ల క్రితం సెప్టెంబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేశానని చంద్రబాబు గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టడంతో పాటు ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు.

...మిగతా 2 లో...

## దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి

# గర్వకారణం...

- స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి
- బంగారాన్ని అనవసరంగా కొనకండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్1ప్రజా సీమ:

భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ...మిగతా 2 లో...

## మహిళలకు చంద్రబాబు

# గుడ్ న్యూస్...

### ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

అమరావతి,సెప్టెంబర్1ప్రజా సీమ

ఆంధ్రప్రదేశ్ మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీపి కబురు అందించారు. రాష్ట్రంలో త్వరలో పెద్ద ఎత్తున అందుబాటులోకి రానున్న ఏసీ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. మొగల్తూరులో నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న



సందర్భంగా ముఖ్య మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు పింఛన్ల రూపంలోనే ప్రజలకు రూ. 73,000 కోట్లు అందిం చినట్లు గుర్తుచేశారు. మహిళలు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారి కష్టాలను తీర్చేందుకే 'దీపం' పథకాన్ని తీసుకువ చ్చామని వివరించారు. ఇదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పి ంచారు. మెగా డీఎస్సీని అడ్డుకోవాలనే లక్ష్యంతో ఏక ంగా 350 కేసులు వేశారని ఆరోపించారు. ఎన్ని కుట్ర లు పన్నినా రాష్ట్ర ంలో అభివృద్ధిని ఆపలేరని హితవు పలికారు. హామీని నెరవేరుస్తూ ప్రభుత్వం బాధ్యతా యుతంగా ముందుకు సాగుతోందని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# కాంగ్రెస్ అరాచకానికి పాల్పడుతుంది

- అందుకు రాంచందర్ రావు అరెస్ట్ నిదర్శనం
- కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారు
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్

న్యూఢిల్లీ,సెప్టెంబర్1ప్రజా సీమ

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావును పోలీసులు అరెస్టు చేయ డాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్రస్థాయిలో తప్పుబట్టారు. ఈ అణచివేత చర్య కాంగ్రెస్ ప్రభుత్వ దివాలాకోరుతనానికి, నియంతృత్వ వైఖరికి అద్దం పడుతోందని మండిపడ్డారు.

# తదుపరి అమెరికా అధ్యక్షుడు ఎవరు?

'హెగ్సెత్ అద్భుతంగా పనిచేస్తున్నారు. అయితే ఇలాంటి విషయాల గురించి మాట్లాడేందుకు ఇది తొందరపాటు చర్య అవుతుంది. ముందుగా నవంబర్‌లో జరిగే మధ్యంతర ఎన్నికలను పూర్తి చేయాలి' అని ట్రంప్ అన్నారు. యూఎస్ ప్రెసిడెంట్‌గా రెండు పర్యాయాలు మాత్రమే కొనసాగే అవకాశమున్న ట్రంప్.. 2029లో ఆ పదవి నుంచి తప్పుకోనున్నారు. దీంతో ఆయన 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' ఉద్యమాన్ని ముందుకు నడిపించే తదుపరి నేత ఎవరన్న దానిపై రిపబ్లికన్ పార్టీలో చర్చ జోరందుకుంది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్లు ఇప్పటికే వినిపిస్తున్నా.. తాజాగా ఆ లిస్ట్‌లో హెగ్సెత్ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల ఐయోవా స్టేట్ ఫెయిర్‌లో రిపబ్లికన్ల తరఫున హెగ్సెత్ ప్రచారం చేయడం ఈ ఊహాగానాలకు బలం చేకూర్చినట్లైంది. అయితే ఈ వార్తలను హెగ్సెత్ ఖండించారు. అవి '100 శాతం అవాస్తవం' అని సోషల్ మీడియాలో పేర్కొన్నారాయన. హెగ్సెత్ గతంలో ఆర్మీ నేషనల్ గార్డ్‌లో పనిచేశారు. అనంతరం ఫాక్స్ న్యూస్ ఛానల్‌లో టీవీ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వంలో రక్షణ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే ఆయన రాజకీయ భవితవ్యంపై ట్రంప్ మరింత ఆసక్తికరంగా స్పందించారు. 'ప్రస్తుతం ఆయనకు సైన్యం, సైనికుల సంక్షేమం తప్ప మరేదీ ముఖ్యం కాదు' అని వ్యాఖ్యానించారు. మరోవైపు 2028 అధ్యక్ష ఎన్నికల కోసం పలువురు నేతలు ఇప్పటికే అంతర్గతంగా సన్నాహాలు ప్రారంభించి ఉండొచ్చని ట్రంప్ చెప్పారు. ఏది ఏమైనా ట్రంప్ వారసుడిగా అధికారికంగా ఎలాంటి నిర్ణయం ప్రకటించనప్పటికీ.. జేడీ వాన్స్, మార్కో రూబియో, హెగ్సెత్ వంటి పేర్లు వినిపిస్తుండటం రిపబ్లికన్ పార్టీలో 2028 పోరుపై ఆసక్తి రేపుతోంది.

# జిడిపి వృద్ధిరేటు గణాంకాల గారడీ

మొదటిపేజీ తరువాయి

దేశంలో పెట్టుబడులు, వినియోగం మందగించాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 'హై వోల్టేజ్' ధరల భారాన్ని సామాన్యులపై మోపుతోందని ఆరోపించారు. ముడిసరకుల ధరలు పెరగడంతో సామాన్యుల సొంతింటి కోని పరిస్థితుల్ని తప్పుగా చూపిస్తున్నాయని అన్నారు. వీక్ సెంటీమెంట్‌ను త్రిబాటలో దూసుకుపోతుంటే నిరాశావాదులు మాత్రం అసత్యాలను ప్రతిధ్వనిస్తున్నారని విమర్శించారు. ఈ వృద్ధి రేటు భారతీయుల సమష్టి శక్తికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఈ వృద్ధి రేటుకు కొనసాగించేందుకు భారతీయులు దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించారు.

# విజయసాయిపై చేయిచేసుకున్న సజ్జల

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు రూరల్ నియోజకవర్గం దాటేంత వరకు ఏ ఇబ్బంది వచ్చినా నేను అండగా ఉంటానని చెప్పా. అప్పుడూ సజ్జల... నన్ను చాలా పెద్ద తప్పు చేశావన్నారు. ఇలాంటి మాటలు నాతో మాట్లాడొద్దని.. ఆ తప్పు చేసింది.. నువ్వా, నేనా..? అని సజ్జలను ఎదిరించి మాట్లాడాను. మా ఊరిలో విజయసాయి మీటింగ్ పెట్టి నన్ను ఎలా పడితే అలా తిట్టాడు. ఆయనంటే నాకు మంచి అభిప్రాయం లేదు' అని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. 'వైసీపీ హయాంలోని ఐదేళ్లు ప్రజావ్యతిరేక పాలన సాగించింది. దేశవిదేశాల నుంచి ఆంధ్రులు వచ్చి ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు వేసి కూటమిని గెలిపించారు. కూటమి ప్రభుత్వ ఘనవిజయం ఓ చరిత్ర అయితే, వైసీపీ ఘోర పరాజయం కూడా చారిత్రక ఘట్టం. ఎందుకు ఓడిపోయామనే ఆలోచన లేకుండా... వైసీపీ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ వికృత రాజకీయం చేస్తుంది. వైసీపీ నేతలు అబద్దాలు చెబుతున్నారు. హిందూ మతానికి ఘోర అన్యాయం జరిగిందని వైసీపీ నేతలు ఎలా మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదు. ఆలయాల్లో రథాలు తగులపడినప్పుడు, విగ్రహాల తలలు తెగ్గొట్టినప్పుడు, సింహాల విగ్రహాలు చోరీకి గురైనప్పుడు మీ నోళ్లు ఏమయ్యాయి. తిరుపతి వేంకటేశ్వర ఛానెల్‌ను కూడా రాజకీయాలకు వాడుకున్నారు. వైసీపీ మాజీ మంత్రిపై ఆయన కోడలు. సంచలన ఆరోపణలు చేశారు. ఆమె పెళ్లి అయినప్పుడు హిందువులమని మాజీ మంత్రి చెప్పారని... పెళ్లి అయ్యాక హిందు దేవుళ్లని పూజిస్తే కొట్టారని ఆమె చెప్పింది. జగన్, వైసీపీ నేతలు, సాక్షి మీడియా ఎందుకు ఈ విషయంపై స్పందించట్లేదు. ఏపీని అస్థిరపరచాలని ఓ భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు రాకూడదని ఫేక్ వీడియోలతో ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోం. వైసీపీ క్రెడిట్ చోరీ చూస్తుంటే... నాగార్జునసాగర్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టులు కట్టింది జగనే అని చెప్పేటట్లుగా ఉన్నారు. ఇంకా ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కూడా జగనే అని చెప్పేటట్లుగా ఉన్నారు' అని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## చిన్న ఓదాలలో విద్యార్థులకు యూనిఫాంలు అందజేసిన సర్పంచ్ నాగుల శారద రాజయ్య

ప్రజా సీమ

మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య యూనిఫామ్ లు, షూలను మంగళవారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ పాఠశాలల పైన వాటిలో చదువుతున్న పిల్లలపైన ఎంతో శ్రద్ధ చూపుతున్నారన్నారు. పాఠశాలలను అభివృద్ధి చేస్తూ, విద్యార్థులకు ఉదయమే టిఫిన్ పెట్టిస్తూ మంచి కార్యక్రమాలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు మా గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సర్పంచ్ శారద తెలిపారు, ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేముల శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగుల రాజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి శారద, ఉపాధ్యాయురాలు జ్యోతి లతో పాటు గ్రామస్తులు



# "అవికా" సాఫ్ట్ బాల్ లో కేక

మొదటిపేజీ తరువాయి





### కష్టపడి ఆడి మంచి పేరు తీసుకువస్తా: అవికా రాయ్

తనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకుని బాగా సాధన చేసి, కష్టపడి మంచిగా ఆడి తనకు అవకాశం ఇచ్చిన ఇండియన్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ కు, ఏపీ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కు, తనకు నిరంతరం అండగా ఉన్న కడప జిల్లా అసోసియేషన్ కు, క్రీడలలో తన ఇష్టాన్ని గౌరవించి నిరంతరం కంటికి రెప్పలా చూసుకుంటున్న తల్లిదండ్రులకు, తనకు సాఫ్ట్ బాల్ క్రీడను నేర్పిస్తూ నా విజయాన్ని తన విజయం గా భావిస్తున్న కోచ్ అబ్దుల్లా సార్ కి మంచి పేరు వచ్చేలా కృషి చేస్తానని అవికా రాయ్ తెలియజేశారు. ఇది తన తొలి ప్రయత్నమేనని, భవిష్యత్తులో తనకు అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి గొప్ప పేరు తీసుకువచ్చేలా ప్రయత్నిస్తానని తెలియజేశారు.

### కోచ్ మరియు అసోసియేషన్ కు రుణపడి ఉంటాం: చరణ్

తమ కుమార్తె కు సాఫ్ట్ బాల్ క్రీడను నేర్పిస్తూ, తన స్టూడెంట్ కాకపోయినా సాఫ్ట్బాల్ పై అవికా కు ఉన్న ఆసక్తిని గమనించి కోచ్ అబ్దుల్ కరీం ఎంతో కష్టపడి సాఫ్ట్ బాల్ క్రీడలను నేర్పించారని, నిత్యం సాధన చేస్తూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఏమాత్రం విసుగు చెందకుండా బాలికలలో మరింత క్రీడా స్ఫూర్తిని నింపేందుకు కోచ్ ఇచ్చిన స్ఫూర్తి, ఆయన నేర్పించిన విధానంతోనే నేడు తన కుమార్తె సాఫ్ట్ బాల్ క్రీడలో రాణిస్తుందని, అలాగే ఏపీ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు కూన రవికుమార్, సెక్రటరీ సుర శ్రీనివాసరావు, కన్వీనర్ రమణ ప్రోత్సాహం మరువ లేనిదని, అలాగే కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కూడా తమ కుమార్తె ఆసియా కప్ లో పాల్గొనేందుకు ఏ అనుమతి కావాలన్నా వెంటనే అందించారని, అలాగే ప్రతినిత్యం తమకు అండగా నిలుస్తూ అన్ని విషయాలలోనూ ప్రోత్సాహం అందిస్తూ అవికా సాఫ్ట బాల్ క్రీడలో మరింత గొప్పగా రాణించేందుకు సహకారం అందిస్తున్నారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అలాగే తన కుమార్తె క్రీడల్లో సాధన చేసేందుకు వివిధ ప్రాంతాలలో పాల్గొనేందుకు కూడా అనుమతినిస్తున్న ఏపీఎండిసి స్కూల్ యాజమాన్యానికి, తనకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తున్న మిత్రులకు శ్రేయోభిలాషులకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అవికా తండ్రి చరణ్ తెలియజేశారు.





### ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించడమే లక్ష్యం:రామసుబ్బారెడ్డి

ప్రతిభ ఉన్న వారిని ప్రోత్సహించడమే తమ లక్ష్యమని, ఏపీ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సహకారంతో ఉమ్మడి కడప జిల్లాలో గ్రామీణ స్థాయి నుండి సాఫ్ట్బాల్ క్రీడను మరింత బలోపేతం చేసేందుకు, ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసేందుకు కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ తరపున ప్రత్యేక చొరవ చూపుతామని కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ రామ సుబ్బారెడ్డి తెలియజేశారు. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన అవికా రాయ్ చైనాలో జరిగే అండర్ 15 ఏషియా కప్ లో పాల్గొనే భారత జట్టుకు ఎంపిక అవడం చాలా ఆనందంగా ఉందని, ప్రతిభ ఉంటే ప్రోత్సహించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సాఫ్ట బాల్ అసోసియేషన్ మంచి భవిష్యత్తును అందిస్తుందని, భారత్ జట్టుకు ఎంపికైన అవికా కూడా గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన క్రీడాకారిణి అని, కావున కష్టపడితే అవకాశాలు వస్తాయని, అతి త్వరలో గ్రామీణ స్థాయి నుండి ప్రత్యేక టోర్నమెంట్లు నిర్వహించి మరింత మంది క్రీడాకారులను తయారు చేస్తామని ఆయన తెలియజేశారు.

# ఏకాంత నిర్బంధాన్ని నిలిపివేయండి

ఇమ్రాన్ ఖాన్, బుష్రా బీబీలను ఏకాంత నిర్బంధంలో ఉంచుతున్నారంటూ దాఖలైన పిటిషన్లను విచారించిన న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఇమ్రాన్ ఖాన్ దంపతులను ఒంటరిగా ఉంచే పద్ధతికి స్వస్తి పలికి, జైలు నిబంధనల ప్రకారం సాధారణ సదుపాయాలు కల్పించాలి. ఇమ్రాన్, బుష్రా సమావేశం అయ్యేందుకు అవకాశం కల్పించాలి. జైలు నిబంధనల ప్రకారం కుటుంబ సభ్యులు ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలి. ఆయన కుమారులతో ఫోన్లో మాట్లాడేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి.ప్రతిరోజూ క్రమం తప్పకుండా వార్తాపత్రికలు, పుస్తకాలు అందజేయడంతో పాటు, జైలు నిబంధనలకు అనుగుణంగా సరైన వైద్య సదుపాయాలు కల్పించాలి.ఈ ఆదేశాల అమలుపై పూర్తి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించాలని అడియాలా జైలు సూపరింటెండెంట్‌ను కోర్టు ఆదేశించింది. అవినీతి కేసుల్లో సుదీర్ఘ కాలంగా శిక్ష అనుభవిస్తున్న ఇమ్రాన్ ఖాన్, బుష్రా బీబీలకు జైల్లో సరైన వసతులు కల్పించడం లేదంటూ ఆయన కుటుంబ సభ్యులు కొద్దికాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో... హైకోర్టు నుంచి ఈ సానుకూల తీర్పు వెలువడటం గమనార్హం.

మొదటిపేజీ తరువాయి

# మంథనిలో టీ షాపుల బంద్

## -నిత్యవసర ధరల పెంపుపై నిరసన

ప్రజా సీమ:

చక్కెర ధరతో పాటు నిత్యవసర సరుకుల ధరలు అమాంతం పెరగడాన్ని నిరసిస్తూ సోమవారం మంథని పట్టణంలోని అన్ని టీ షాపులు స్వచ్ఛందంగా మూసివేశారు. పాల ధర, చక్కెర, టీ పొడి ధరలు భారీగా పెరగడంతో టీ షాపుల నిర్వహణ భారంగా మారిందని చాయ్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ధరల పెంపును వెంటనే నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ బంద్ కు పిలుపునిచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ బంద్ లో మంథని పట్టణంలోని ప్రముఖ టీ షాపులు సిటీ టీ ప్యాలెస్, చిరు టీ స్టాల్, లక్కీ టీ స్టాల్, ఉడిపి హోటల్ టీ స్టాల్, మొగిలి టీ స్టాల్ పలు షాపుల యజమానులందరూ పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడైనా కూటమిదే విజయం...

మొదటిపేజీ తరువాయి

పేదలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని సీఎం చెప్పారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమికి తిరుగులేదని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థలు బలంగా ఉంటేనే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు వార్డు సభ్యులు, సర్పంచులు కూడా పాలనలో భాగం కావాలన్నారు. అప్పుడే కేంద్రం నుంచి గ్రామీణాభివృద్ధికి నిధులు వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం అన్నారు. ఓటమి భయంతోనే ఏకగ్రీవాలను వద్దని గొడ్డలి పార్టీ నేతలు చెబుతున్నారని అన్నారు. ఏకగ్రీవాలను ప్రభుత్వాలే ప్రోత్సహించాయని. మున్సిపాలిటీలు, ఆయారాం–గయారాం అనే పరిస్థితి లేకుండా కార్పోరేషన్లలో చైర్మన్, మేయర్ల ఎన్నికను ప్రత్యక్షం చేశామని అన్నారు. గొడ్డలి పార్టీ నేతలు బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించేశారని సీఎం ఆక్షేపించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరక్కుండా అడ్డుకోవటమే గొడ్డలి పార్టీ ఆలోచన అని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని సీఎం స్పష్టం చేశారు. గత పాలకులు పరిశ్రమలను రాష్ట్రం నుంచి తరిమేశారని సీఎం విమర్శించారు. దీనివల్ల యువత భవిష్యత్తు దెబ్బతిందన్నారు. ఇప్పుడు పెద్ద ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని తెలిపారు. విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. ట్రూ డౌన్ ద్వారా విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించామని తెలిపారు. ఆక్వా రైతుకు అండగా నిలిచేందుకు విద్యుత్ యూనిట్ ను రూ. 1.5 కే అందిస్తున్నట్టు తెలిపారు. ప్రపంచ మార్కెట్లలో ఇతర దేశాలతో పోటీ పడేలా ఆంధ్రప్రదేశ్ ఆక్వా ఉత్పత్తులను తీర్చిదిద్దాలని అన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లో ప్రభుత్వ సేవలు అందించేర్ పథకం కింద ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ ప్యానళ్ల ఏర్పాటుపైనా దృష్టి పెట్టామని తెలిపారు. నర్సాపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆక్వా కల్చర్ యంఈలుగా ఎదిగారని, ఈసారి లక్ష్యాన్ని మరింత పెంచామని తెలిపారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు స్వయం బ్రాండ్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల్లో ఇంకా ఆర్థిక, సామాజిక వెనుకబాటుతనం ఉందని సీఎం పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్ ఉపసభాపతి రఘురామ కృష్ణం రాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# సంపాదకీయం

## మరోమారు సిజెపి ఆందోళన !

**క్రా** క్రోచ్ జనతా పార్టీ మరో ఆందోళనకు సిద్ధమవుతోంది. కేంద్రం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీజేపీ సెప్టెంబర్ 5న ఈ మార్చ్ చేపడుతోంది. గతంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన సందర్భంగా కేసుల ఎత్తివేత, విద్యార్థులకు పరిహారం వంటి హామీలను కేంద్రం ప్రకటించింది. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే హామీలు అమలు చేయాలని గతకొంత కాలంగా సిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. సెప్టెంబర్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన మార్చ్‌ను అడ్డుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు ఈ మార్చ్ నిర్వహించనున్నట్లు సీజేపీ ప్రకటించింది. ప్రస్తుతం ఈ అంశంలో న్యాయపరంగా జోక్యం చేసుకోవాల్సి నంత అత్యవసర పరిస్థితి లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే నిరసన సందర్భంగా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో మరోమారు ఆందోళన చేస్తే ఢిల్లీలో ఉద్రిక్తతలు నెలకొంటాయని, మార్చ్‌కు అనుమతి నిరాకరించాలని రిటైర్డ్ పోలీస్ అధికారి సుప్రీంను ఆశ్రయించారు. సెప్టెంబర్ 5న జరగనున్న నిరసన మార్చ్ శాంతిభద్రతలు, విధానపరమైన అంశాలతో ముడిపడి ఉందని సీజేఐ సూర్యకాంత్ తెలిపారు. వీటిని సంబంధిత శాంతిభద్రతల సంస్థలు, ఇతర భాగస్వాములు పరిష్కరించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం కోర్టు జోక్యం చేసుకోవాల్సిన బలమైన కారణాలు కనిపించడం లేదని స్పష్టం చేశారు. రిటైర్డ్ ఢిల్లీ పోలీస్ అధికారి రాజేంద్ర సింగ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. జూలై 20న జంతర్ మంతర్ దగ్గర జరిగిన సీజేపీ నిరసన సందర్భంగా గాయపడిన పోలీసు సిబ్బందికి పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఆస్తులకు జరిగిన నష్టాన్ని బాధ్యుల నుంచి వసూలు చేయాలని పిటిషన్‌లో కోరారు. పార్లమెంట్, ఇతర కీలక ప్రభుత్వ సంస్థలకు సమీపంలో నిర్వహించే నిరసనలకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించాలని పిటిషనర్ కోరారు. నిరసనలు నిర్వహించకూడని ప్రాంతాలు లేదా రక్షిత ప్రాంతాలను సహేతుకమైన పరిధిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది ఈ అంశానికి సంబంధించిన అనేక విషయాలను ఇంకా పరిశీలించాల్సి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ప్రతి అంశాన్ని సుప్రీంకోర్టు పరిశీలించలేదని సీజేఐ స్పష్టం చేశారు. ముందుగానే దీనిపై ఎలాంటి నిర్ణయాలు ప్రకటించ లేమని సుప్రీం స్పష్టం చేసింది. అలాగే నిరసనలకు సంబంధించిన అంశాలను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయించాలని సీజేఐ సూచించారు. అన్ని అంశాలను మేము పరిశీలించలేం. ప్రతి విషయంపైనా వ్యాఖ్యానించం. మేము ఏర్పాటు చేసిన హై పవర్డ్ కమిటీని ఆశ్రయిం చండని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఒక్కో అంశాన్ని కమిటీ పరిశీలించి తమ అభిప్రాయాలను కోర్టుకు సమర్పిస్తుందని తెలిపారు. ఈ కమిటీని సీజేఐ 'తటస్థ అంపైర్'గా అభివర్ణించారు. నిరసనలకు సంబంధిం చిన విస్తృత విధానపరమైన, శాంతిభద్రతల అంశాలపై సంబంధిత వర్గాలు చర్చించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుంచి ఢిల్లీ పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు సీజేపీ తాజా నిరసన మార్చ్ నిర్వహించనున్నట్లు కోర్టుకు తెలియజేశారు. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు జరగనున్న విషయాన్ని పిటిషనర్ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విదేశీ ప్రముఖులు ఢిల్లీకి రానున్న నేపథ్యంలో భద్రతా పరమైన ఆందోళనలు ఉన్నాయని, అందువల్ల నిరసన మార్చ్‌ను బ్రిక్స్ సదస్సు పూర్తయ్యే వరకు వాయిదా వేయాలని ఆయన వాదించారు. అయితే సీజేఐ స్పందిస్తూ.. 'ఇవి శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలు. నిర్ణయం శాంతిభద్రతల సంస్థలే తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరిస్తారని మేము విశ్వసిస్తున్నాం, ఆశిస్తున్నాం. ప్రస్తుతానికి మేము జోక్యం చేసుకోవడానికి బలమైన కారణాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఒకవేళ నిరసన సందర్భంగా ఏదైనా అవాంఛనీయ లేదా ఆందోళనకర ఘటన చోటుచేసుకుంటే.. పిటిషనర్ కొత్తగా దరఖాస్తు చేసుకుని కోర్టును ఆశ్రయించవచ్చని సీజేఐ తెలిపారు. ఈ కేసును నిరసనలు, వాటికి సంబంధించిన ఇతర అంశాలపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పిటిషన్లతో కలిపి తదుపరి విచారణకు తీసుకోవాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. మొత్తంగా ఇప్పుడు సెప్టెంబర్ 5 మరోమారు చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీలో ర్యాలీతో నిజంగానే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందా అన్నదే ప్రశ్న. ఎందుకంటే గత ఆందోళనలో అసాంఘిక శక్తులు చేరాయి. ఖలిస్తాన్, ఇస్లామిక్ ఉగ్రవాదులు చేరారన్న సమాచారం ఇంటిలిజెన్స్ వద్ద ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు తీసుకునే నిర్ణయం కీలకం కానుంది.

# నేడు పరకాల నెత్తుటి చరిత్రకు 79 ఏళ్లు

### - జాతీయ జండా పట్టుకొని నిలబడిన వందలాది మంది పై కాల్పులు జరిపిన రజాకారులు

ప్రజా సీమ

చరిత్ర మరచిన రోజు... 79 సంవత్సరాల క్రితం సరిగ్గా ఇదే రోజు అంటే 1947 సెప్టెంబరు 2న వరంగల్ జిల్లా పరకాలలో జలియన్ వాలా బాగ్ దుర్ఘటనను తలపించే సంఘటన జరిగిన దుర్దినం. భారత యూనియన్ లో హైదరాబాదు సంస్థానం విలీనం చేయాలని విమోచనోద్యమకారులు ఆందోళనకు దిగారు. సెప్టెంబరు 2, 1947న పరకాల పట్టణ సమీపంలో ఉన్న పైడిపల్లి తాల్ల నుంచి విమోచనోద్యమకారులు భారత జాతీయ జెండా ఎగురవేయడానికి పరకాలకు వస్తున్నారు. రజాకార్లు ఈ విషయం పసిగట్టి నిజాం విమోచనొద్యకారులు జాతీయజెండాను ఎగువరవేయకుండా అడ్డుకోమని ఆదేశం జారీచేయించారు. కాశీంరజ్వీ నేతృత్వంలోని రజాకార్లు విమోచనోద్యమకారులను ఊచకోత కోశారు. పరకాల చాపలబండ వద్ద గుమిగూడిన విమోచనోద్యమకారులపై దాడిచేశారు. కత్తులు, బళ్ళాలు, బరిశెలతో మారణకాండ కొనసాగించగా 14 మంది అక్కడికక్కడే అమరులయ్యారు. ఉద్యమకారులు ఆకుతోట మల్లయ్య, వడ్డెపల్లి వీరయ్య, రాజామహ్మద్‌లను రంగాపురంలో చెట్టుకు కట్టి ఊచకోత కోసి కాల్చి చంపేశారు. తర్వాత మరో పదిమంది మరణించారు. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. 1947, సెప్టెంబర్ 2న జరిగిన ఈ దురాఘాతం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది. నిజాం నిరంకుశపాలన కూల్చివేయడానికి ఈ సంఘటన నాంది పలికింది. అమరధామం : మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు తన తల్లి గారైన చంద్రమ్మ స్మారకార్థం పరకాలలో అమరవీరులకు గుర్తుగా అమరధామం" 2003 లో నిర్మించారు. అమరధామంలో ఆనాటి యోధుల సజీవ శిల్పాలు, చెట్టుకు కట్టేసి చంపిన తీరు వివరించబడ్డాయి. స్మారక చిహ్నం చుట్టూ జాతీయ జెండా చేతబట్టిన 135 మంది స్త్రీ పురుషుల విగ్రహాలను నిర్మించారు. నరికిన శరీర భాగాలు, అవయవాలు, చిందిన రక్తం, ధారలుగా కారుతున్న రక్తం చూస్తే, ఇప్పుడే జరిగిన సంఘటనగా అనిపించేటట్లు ఉంటుంది. ప్రతి తెలంగాణ బిడ్డ తప్పక చూడాల్సిన ప్రదేశం.



## రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు చిత్రపటాలకు తెలంగాణ ఉద్యమకారుల పాలభిషేకం

### -16న ఆర్ట్స్ కాలేజీ సభ విజషయవంతం చేయండి

ప్రజా సీమ

తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,గుర్తింపు కార్డు,పెన్షన్, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్య పథకం అమలుతో పాటు కేకే కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి అంగీకరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం మంథని లో పాలాభిషేకం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి కావటి సతీష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు చిత్రపటాలకు మంథని అంబేద్కర్ చౌక్ లో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే సెప్టెంబర్ 16న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞత సభ నిర్వహించనున్నట్లు కావటి సతీష్ తెలిపారు. ఈ సభకు తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మిరాల రామిరెడ్డి, సాదుల శ్రీను, అజీమ్ ఖాన్, ఎస్.కె. ముజీబ్, ముస్కె ఈశ్వరమ్మ, కాసిపేట మల్లేష్, బర్ల సుధాకర్, దాసరి శంకర్, తోకల మల్లేష్, మధుకర్ రెడ్డి, ఆనంద్, అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు ప్రపంచ కొబ్బరి దినోత్సవం

ప్రజా సీమ

కొబ్బరికాయల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబరు 2న నిర్వహిస్తారు. పోషకాలతో కూడిన ఆహారాన్ని, పానీయాన్ని అందిచడంతోపాటు ఆరోగ్యాన్ని కలిగిస్తున్న కొబ్బరికాయ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు.ప్రపంచ కొబ్బరి దినోత్సవం 2009 సంవత్సరంలో ప్రారంభమైంది. కొబ్బరి ఉత్పత్తులను మరింత పెంచి, దాని ప్రాధాన్యాన్ని తెలపడంకోసం 1969, సెప్టెంబరు 2న ఇండోనేషియా రాజధాని జకార్తాలో ది ఏషియా- పసిఫిక్ కొకోనట్ కమ్యూనిటి (ఎపిసిసి) అనే అంతర్జాతీయ సంస్థ ఏర్పాటయింది. ఆరోజు ఆసియా, పసిఫిక్ దేశాల ప్రతినిధులు సమావేశమై ప్రపంచవ్యాప్తంగా కొబ్బరి పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో భాగంగా కొబ్బరి అభివృద్ధి కోసం అనేక తీర్మానాలు చేశారు. అందుకు గుర్తుగా సెప్టెంబరు 2ను అంతర్జాతీయ కొబ్బరి దినోత్సవంగా ప్రకటించి, ప్రతి సంవత్సం వేడుకలు జరుపుకుంటున్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో కొబ్బరి అభివృద్ధి కార్యకలాపాలను ప్రోత్సహించడానికి, సమన్వయం చేయడానికి ది ఏషియా- పసిఫిక్ కొకోనట్ కమ్యూనిటిలో 18 సభ్య దేశాలు ఉన్నాయి. ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు, ఎగ్జిబిషన్లు నిర్వహించబడుతాయి. ఈ రోజున కొబ్బరికాయలను పగులగొడతారు. కొబ్బరితో చేసిన వంటకాలతో, కొబ్బరి నీళ్ళతో విందులు జరుపుకుంటారు.




# 7,8,9 వార్డుల్లో అభివృద్ధి పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్





ప్రజా సీమ

మంథని మున్సిపాలిటీ పరిధిలోని 7వ, 8వ, 9వ వార్డుల్లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం పరిశీలించారు. 8వ వార్డు పోచమ్మవాడలోని గురుకుల పాఠశాల సమీపంలో చేపడుతున్న నూతన డ్రైన్ల నిర్మాణ పనులను, అలాగే రావుల చెరువు కట్ట సుందరీకరణ పనులు, పారిశుధ్య పనులను చైర్మన్ శ్రీనివాస్ పరిశీలించారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న డ్రైన్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ సంబంధిత సిబ్బందికి సూచించారు. డ్రైన్ల నిర్మాణం పూర్తయితే మురుగునీరు నిల్వ ఉండకుండా, వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తగ్గడంతో పాటు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే రావుల చెరువు కట్ట సుందరీకరణ పనులను పరిశీలిస్తూ, పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా, నిర్ణీత ప్రమాణాల మేరకు పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, నాయకులు జంబోజు సమ్మయ్య, స్థానిక ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# కూటమి అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే కూటమి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి

సిద్ధవటం ప్రజా సీమ

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం అవ్వ తాతలకు ప్రతినెల 1 తేదీన ప్రభుత్వ ఉద్యోగులచే పెన్షన్ పంపిణీ చేపట్టడం అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు కనబడుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు, శనివారపు మోహన్ రెడ్డి తెలిపారు మండలంలోని జ్యోతి గ్రామంలో మంగళవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పెన్షన్ పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి, గొడ్డలి పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కనుమరుగై పోతుందని ఐదేళ్ల వైసిపి పార్టీ అధికారం అడ్డం పెట్టుకుని రెవెన్యూ భూములు దోచుకున్నారని వైసిపి మాజీ మంత్రి జోగి రమేష్ కోట్ల విలువైన భూములు కబ్జా చేశారని ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తూ ఉండడంతో వైసీపీ నేతలకు మింగుడ పడడం లేదని జోగి రమేష్ భూకబ్జాలపై రాష్ట్రంలో కలకలం రేగిందని, ఆయన మండిపడ్డారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తూ ఉంటే ఓర్వలేక బురద చల్లుతున్నారని రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు



# కూటమి ప్రభుత్వం కూతల, కోతల, వాతల ప్రభుత్వం

## - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:

సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూతల, కోతల, వాతల ప్రభుత్వమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు నింగికి అంటుతున్నాయని, ఏమి కొనేటట్టు, ఏమి తినేటట్టు లేదు అన్న పరిస్థితి దాపురించి ఉందన్నారు. గృహిణిలు వంటగదికీ పోవాలంటే భయపడి పోతున్నారని, బియ్యం, కందిపప్పు, వంట నూనెలు, ఎండుమిరప, చింతపండు, చక్కెర ఇలా ప్రతిది 40-70 శాతం వరకు పెరిగిందన్నారు. నిత్యవసర ధరలను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఓవైపు విద్యుత్ ఛార్జీలు పెంచలేదంటూనే మరోవైపు విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ. 21,243 కోట్లు అదనపు భారాన్ని వినియోగదారులపై కూటమి ప్రభుత్వం మోపిందన్నారు. కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్, డీజల్ ధరలు లీటర్ పై రూ. 6-10 వరకు ఎక్కువగా ఉందన్నారు. ఎరువుల ధరలు ఒక్కొక్క 50 కేజీల బస్తా ప్యాకెట్ పై రూ. 500-800 ల వరకు పెరిగిందన్నారు. వెంటనే వీటి నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్ బిజెపి ప్రభుత్వం పెట్టిన ఎఫ్ఐఆర్ ని వెంటనే ఉపసంహరించుకోవాలని, శుద్ధీకరణ యజ్ఞం ద్వారా కులవివక్షకు పాల్పడిన బిజెపి నాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం, దృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# కూటమి పాలనలో సస్యశ్యామలంగా మారిన ఏపీ

## - సంక్షేమ పాలనలో సీఎం చంద్రబాబు ఆదర్శం

## - తెలుగుదేశం యువనేత నాగూర్ వలి హర్షం

మదనపల్లె (ప్రజా సీమ)

: సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తోందని,కూటమి పాలనలో రాష్ట్రం సస్యశ్యామలం మారిందని తెలుగుదేశం పార్టీ యువనేత,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు.మంగళవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు 14వ వార్డు పరిధిలోని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో నాడు స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలిచారన్నారు.అదే స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు.ప్రతి నెల ఒకటో తేదీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తూ వృద్ధులు,దివ్యాంగులు,వితంతువులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నారన్నారు.సీఎం అనుభవం రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతోందన్నారు.ఇక ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా మదనపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతోపాటు ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరిస్తున్నారని ప్రశంసించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు



# మిట్స్ యూనివర్సిటీలో ఘనంగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్

## - స్కాలర్‌షిప్స్, అంతర్జాతీయ అవకాశాలపై తల్లిదండ్రులకు అవగాహన





మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు బీటెక్ విద్యార్థుల కోసం మంగళవారం పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో యూనివర్సిటీలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలు ప్రపంచ వ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు.ఈ రంగాల్లో విద్యార్థులకు దేశీయ మరియు అంతర్జాతీయస్థాయిలో అందుబాటులో ఉన్న ఉన్నత విద్య మరియు ఉద్యోగ అవకాశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ స్కాలర్‌షిప్‌లు,మెరిట్ ఆధారిత ఆర్థిక సహాయ పథకాలు మరియు ఉన్నత విద్యకు సంబంధించిన అవకాశాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు వివిధ దేశాల్లోని యూనివర్సిటీలు,కోర్సులు,ప్రవేశ అర్హతలు మరియు స్కాలర్‌షిప్ అవకాశాలపై ముందుగానే అవగాహన పెంచుకోవాలన్నారు.విద్యార్థులు తమ విద్యా లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరుచుకుని,భవిష్యత్‌లో మంచి కెరీర్‌ను నిర్మించుకునేందుకు అవసరమైన నైపుణ్యాలపై దృష్టి సారించాలని తెలిపారు.తల్లిదండ్రులు తరచుగా యూనివర్సిటీని సందర్శించడం ద్వారా తమ పిల్లల చదువు,హాజరు, క్రమశిక్షణ,ప్రవర్తన మరియు నైపుణ్యాభివృద్ధి గురించి అధ్యాపకులతో నేం ంగా తెలుసుకోవచ్చునన్నారు. క్యాంపస్‌లో విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు వాటిని పరిష్కరించేందుకు స్టూడెంట్స్-పేరెంట్స్ రిలేషన్స్ సెల్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు,అధ్యాపకులు మరియు యూనివర్సిటీ యాజమాన్యం పరస్పర సహకారంతో పనిచేయడం ఎంతో అవసరమన్నారు.విద్యార్థులు తమ ప్రతిభను సద్వినియోగం చేసుకుని దేశీయ,అంతర్జాతీయ స్థాయిలో మంచి అవకాశాలను సాధించేలా యూనివర్సిటీ అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మ,అసోసియేట్ డైరెక్టర్-ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు.విజయలక్ష్మి,సీనియర్ మేనేజర్-స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ అథాహర్ సమీనా ఖాన్,మేనేజర్-స్టూడెంట్స్-పేరెంట్స్ రిలేషన్స్ సెల్ రియాజ్ అలీ,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఉషా,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్‌షిప్ లో జిల్లా విద్యార్థుల విశేష ప్రతిభ

## - ప్రత్యేకంగా అభినందించిన కలెక్టర్ నిశాంత్ కుమార్





మదనపల్లె (ప్రజా సీమ) :

అమరావతి ఛాంపియన్‌షిప్-2026లో అన్నమయ్య జిల్లా తరఫున పాల్గొన్న క్రీడాకారులు వివిధ క్రీడాంశాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి,పతకాలు సాధించిన విషయం విదితమే.రాష్ట్రస్థాయి పోటీల్లో బ్యాడ్మింటన్‌లో మోతుకూరి కళ్యాణి మరియు కందుకూరి లక్ష్మీ సింధూర ద్వితీయ స్థానాలు సాధించగా,బాక్సింగ్‌లో రన్ టీవీ అధినేత,మదనపల్లి పట్టణానికి చెందిన సిరివేలు చరణ్ కుమారుడైన సిరివేలు నిఖిల్ దేవ్ నాయుడు ద్వితీయ స్థానం సాధించారు.అలాగే అథ్లెటిక్స్‌లో సుంకు గంగాధర్ జావెలిన్ త్రో విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు.ఈ సందర్భంగా అమరావతి ఛాంపియన్‌షిప్ విజేతలు మరియు రన్నర్స్ కలసి,తమకు అందించిన మెడల్స్‌తో అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు జేసి కూడా మర్యాదపూర్వకంగా కలిసి,తమ విజయాలను తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఇరువురు క్రీడాకారులను అభినందించి,వారి విజయాలను ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి,అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ డిఎస్డిఓ జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ అమరావతి ఛాంపియన్‌షిప్-2026లో అన్నమయ్య జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి,పతకాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు .క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

# కాంట్రాక్ట్ వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి..!

పుంగనూరు ప్రజాసేమ :

వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది తమ సమస్యలు, డిమాండ్లను ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిగోపాల్ దృష్టికి తీసుకెళ్లారు.కాంట్రాక్ట్ ఉద్యోగులు ఏళ్ల తరబడి వైద్య ఆరోగ్య శాఖలో సేవలు అందిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత, వేతనాలు, వైద్య సౌకర్యాలు తదితర అంశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తమ సేవలను గుర్తించి కాంట్రాక్ట్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా 100 శాతం గ్రాస్ శాలరీతో పాటు అలవెన్సులు,ఈపీఎఫ్ ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా, హెల్త్ కార్డులు అందించాలని, అనారోగ్యానికి గురైన సమయంలో వేతనంతో కూడిన మెడికల్ లీవ్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏళ్ల తరబడి కుటుంబాలకు దూరంగా పనిచేస్తున్న సిబ్బందికి రెగ్యులర్ లేదా మ్యూచువల్ బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. విధి నిర్వహణలో ఉద్యోగి మృతి చెందితే కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యుల్లో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ పిలుపు మేరకు సిబ్బంది దశలవారీగా నిరసన కార్యక్రమాలు



చేపడుతున్నారు. తొలుత నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్ర?

# సీఎం చంద్రబాబు పాలనలో ఏపీ మరింత అభివృద్ధి సాధించాలి

## - శ్రీవారి సన్నిధిలో మదనపల్లి తెదేపా నేతల ప్రత్యేక పూజలు

మదనపల్లె (ప్రజా సీమ) :

1995 సెప్టెంబర్ 1న తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజును పురస్కరించుకుని మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీవారి సన్నిధిలో మదనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని,ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించి,ప్రజాసేవకు పునరంకితం కావాలని శ్రీవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి,టిడిపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,పచ్చిపాల రెడ్డి అక్షిత్,టిడిపి మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ్,సూదిళ్ల సుధాకర్,దేవరింటి శ్రీనివాసులు,మండ్యం ప్రభాకర్,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# ఇంటి వద్ద రేషన్ ఏదీ?



## దివ్యాంగులను డీలర్ల వద్దకు రప్పిస్తున్నారా.. నాలుగు నెలలుగా నిలిచిన పంపిణీ

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

పిఠాపురందివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ విధానం ప్రస్తుతం అమలుకు నోచుకోకపోవడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు నెలలుగా ఇంటి వద్ద రేషన్ పంపిణీ నిలిచిపోయిందని దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో రేషన్ డీలర్లు దివ్యాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి బియ్యం అందించేవారని, ఇందుకోసం అవసరమైన గుర్తింపు వివరాలను సైతం సేకరించేవారని వారు తెలిపారు. అయితే కొంతకాలంగా ఆ విధానం నిలిచిపోవడంతో రేషన్ కోసం తప్పనిసరిగా డీలర్ల దుకాణాల వద్దకు వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు.

నడవలేని వారు, వీల్‌చైర్‌పై ఆధారపడేవారు, ఇతరుల సహాయం లేకుండా కదలలేని దివ్యాంగులు రేషన్ దుకాణాల వద్దకు చేరుకోవడం కష్టంగా మారిందని చెబుతున్నారు. రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని, ప్రభుత్వం తమ సౌకర్యం కోసం తీసుకొచ్చిన విధానం నిలిచిపోవడంతో ఇబ్బందులు మరింత పెరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### 'ప్రభుత్వమే రద్దు చేసింది'

ఇంటి వద్ద రేషన్ ఎందుకు పంపిణీ చేయడం లేదని డీలర్లను ప్రశ్నిస్తే.. ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేసిందని కొందరు డీలర్లు చెబుతున్నారని దివ్యాంగులు పేర్కొంటున్నారు. అయితే ప్రభుత్వం నిజంగానే ఈ విధానాన్ని రద్దు చేసిందా? లేక అమలులో ఏదైనా సమస్య తలెత్తిందా? అనే దానిపై అధికార యంత్రాంగం స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

దివ్యాంగుల సౌకర్యం, గౌరవం కోసం ప్రవేశపెట్టిన పథకాన్ని కొనసాగించకుండా వారినే రేషన్ దుకాణాల వద్దకు రప్పించడం ఎంతవరకు న్యాయమని దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. ఇంటి వద్దకే రేషన్ అందించే విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలని, అర్హులైన దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దివ్యాంగుల హక్కులు, గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ అధికారులు ఈ అంశంపై వెంటనే స్పందించి ఇంటి వద్ద రేషన్ పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని దివ్యాంగుల సంఘాలు కోరుతున్నాయి.

# పొలం పిలుస్తోందితో రైతులకు అవగాహన

## - వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:

పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించినట్లు వేంపల్లె మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం మండలంలోని అలవలపాడు, ముత్తుకూరు గ్రామాల్లోని రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. అనంతరం పంట దిగుబడి, పంట రక్షణకు తదితర అంశాలపై సలహాలు సూచనలు చేశారు. అలాగే పంటల సాగుపై తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించారు. అంతేకాకుండా ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని, వివిధ రకాల పథకాలు లబ్ధి పొందేందుకు 11 అంకెల విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలన్నారు. ప్రస్తుత ఎల్ నినో ప్రభావ దృష్ట్యా తక్కువ నీటితో ఆరుతడి పంటల సాగు చేయాలని, ప్రకృతి వ్యవసాయ పద్దతులు అవలంబించాలని, ఈ పంట నమోదు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి సమాచారం ఇస్తే బహుమతి!

## వివరాలు గోప్యం.. 1972కు ఫోన్ చేయండి.. కాకినాడ ఎస్పీ బిందుమాధవ్

కాకినాడ జిల్లా '(ప్రజా సీమ )

### రైజ్ ఎగైనెస్ట్ గంజా'తో 1,200 మంది విద్యార్థులకు అవగాహన

కాకినాడ, సెప్టెంబరు 1:

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై సమాచారం అందిస్తే తగిన బహుమతి ఇస్తామని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, ఐపీఎస్ తెలిపారు. సమాచారమిచ్చే వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో 'రైజ్ ఎగైనెస్ట్ గంజా' పేరుతో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు కుటుంబ వ్యవస్థ, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, విద్యార్థులు, యువత, ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం 'రైజ్ ఎగైనెస్ట్ గంజా' పోస్టర్‌ను ఆవిష్కరించారు.

### సమాచారం ఇలా ఇవ్వొచ్చు

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ కోరారు. ఇందుకోసం 1972 ప్రత్యేక హెల్ప్‌లైన్, అత్యవసర పరిస్థితుల్లో 112, కాకినాడ పోలీస్ వాట్సాప్ నంబర్ 9494933233కు సమాచారం అందించవచ్చని తెలిపారు. విలువైన సమాచారాన్ని అందించిన వారికి తగిన బహుమతి అందజేస్తామని వెల్లడించారు.

### యువత అప్రమత్తంగా ఉండాలి

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా తమ పరిసరాల్లో గంజాయి వినియోగం, విక్రయం, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారి గురించి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. గంజాయి వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, ఇతర అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత తమ భవిష్యత్తును కాపాడుకోవడంతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనలో బాధ్యతాయుత పౌరులుగా భాగస్వాములు కావాలని కోరారు.




### గంజాయికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

గంజాయి రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, స్థానిక ప్రజలు, పోలీసు అధికారులతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. గంజాయిని పూర్తిగా నిరాకరిస్తామని, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉంటామని, సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, పోర్ట్ ఇన్‌స్పెక్టర్ పి. సునీల్ కుమార్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగదుర్గారావు, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ మజ్జి అప్పలనాయుడు, కాకినాడ రూరల్ ఇన్‌స్పెక్టర్ డి. కృష్ణచైతన్య, త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ డి. దుర్గాశేఖర్‌రెడ్డి, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీనివాసరావు, తిమ్మాపురం ఎస్సై వై. గణేష్‌కుమార్, ఎస్బీ ఎస్సై శోభన్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. వివిధ కళాశాలలకు చెందిన సుమారు 1,200 మంది విద్యార్థులు, స్థానిక ప్రజలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు.

# కొత్తపేటలో ఇంటింటికి తెలుగుదేశంకార్యక్రమం నిర్వహించిన: కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి సూచనలతో పుల్లంపేట మండలం కొత్తపేటలో 'ఇంటింటికి తెలుగుదేశం' డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల టీడీపీ అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిన్నం శివయ్య, బాలరాజు శివకుమార్ రాజు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను ప్రతి అర్హులైన కుటుంబం వినియోగించుకోవాలని, మంచి ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై స్థానికులతో చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాలకృష్ణ. నాగయ్య. వెంకటేష్ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఉచిత గుండె పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..!

పుంగనూరు ప్రజాసీమ

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత గుండె పరీక్ష శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్ డిస్ట్రిక్ట్ అంబాసిడర్ డాక్టర్ శివ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక సరళ హోమియో హాస్పిటల్‌లో ఆయన మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన సరళ హోమియో హాస్పిటల్ ఆవరణంలో ఉచిత గుండె పరీక్ష శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. గుండె మంట, గుండె నొప్పి, గుండెలో గుచ్చినట్లు అనిపించడం, ఆయాసం, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు శిబిరానికి హాజరై గుండెకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు శిబిరానికి హాజరై పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు లేదా ఆరోగ్యశ్రీ కార్డు వెంట తీసుకురావాలని డాక్టర్ శివ సూచించారు.

# విస్తృత వాహనాలు తనిఖీ

## సిద్ధవటం ఎస్సై హారిక

సిద్ధవటం ప్రజా సీమ

మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులోని ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వద్ద మంగళవారం సాయంత్రం మండల ఎస్సై హారిక విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు, హెల్మెట్ ధరించాలని, సూచించారు వాహన పత్రాలు, హెల్మెట్ లేని వాహనదారులకు ఒక్కో వాహనానికి 185, రూ చొప్పున 12 ద్విచక్ర వాహనదారులకు ఫైన్ విధించామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు



# 31వ వార్డులో వేడుకగా ఇంటింటికీ టిడిపి కార్యక్రమం-

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

## - అపూర్వ స్వాగతం పలికిన వార్డు ఇంఛార్జి తమ్మిశెట్టి రామకృష్ణ

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె పట్టణంలోని 31వ వార్డు కురవంకలో టీడీపీ వార్డు ఇన్‌చార్జ్ తమ్మిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా తమ్మిశెట్టి రామకృష్ణతోపాటు పద్మావతమ్మ,చలపతి,గంగారపు రామ్మూర్తి నాయుడు,శ్రీరాముల నాయుడు,అంజనమ్మ,ఓ.జి రామచంద్ర,గంగారపు నవీన్ చౌదరి,జేసీబీ మధుసూదన్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజాసమస్యలను కలుసుకున్నారు. వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు పెన్షన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. వార్డులో అధ్వానంగా ఉన్న రెండు విద్యుత్ స్తంభాలను మార్చాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మరో ప్రాంతంలో కల్వర్టు నిర్మించాలని ప్రజలు కోరడంతో నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితులను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమంతోపాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం తమ్మిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా నాయకత్వంలో మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారని కొనియాడారు. నాయకులు,కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం తమకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున టీడీపీ నాయకులు,కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# కౌశల్ ప్రతిభా పరీక్షల నిర్వహణ జిల్లా,రాష్ట్ర కో-ఆర్డినేటర్ల నియామకం

## - అన్నమయ్య నుండి నలుగురు ఉపాధ్యాయుల ఎంపిక

**మదనపల్లె (ప్రజా సీమ) :**

భారతీయ విజ్ఞాన మండలి (బీవీఎం) మరియు ఏపీ - కాస్ట్ సంయుక్తంగా ప్రతి సంవత్సరం నిర్వహించే కౌశల్ ప్రతిభా పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్నమయ్య జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో వివిధ బాధ్యతలకు ఉపాధ్యాయులను భారతీయ విజ్ఞాన మండలి రాష్ట్ర శాఖ నియమించింది.అన్నమయ్య జిల్లా కో-ఆర్డినేటర్‌గా గట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బి.కొత్తకోట మండలం) పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కట్టా భాస్కర్ నియమితుల య్యారు.జిల్లా జాయింట్ కో-ఆర్డినేటర్లుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కురబలకోటలో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పి.రెడ్డి రాధ,జిల్లా పరిషత్ పాఠశాల మదనపల్లిలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జి.రవి కుమార్ నియమితులయ్యారు .అదేవిధంగా రాష్ట్ర అకడమిక్ కో-ఆర్డినేటర్‌గా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,రాయచోటిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మధుమతిలు ఎంపికయ్యారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనా శక్తి,ప్రతిభను వెలికితీయడం మరియు వారిలో పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడంలో కౌశల్ ప్రతిభా పరీక్షలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.ఈ పరీక్షలను విజయవం తంగా నిర్వహించేందుకు నియమితులైన కో-ఆర్డినేటర్లు కృషి చేయనున్నారు. జిల్లా,రాష్ట్ర కో-ఆర్డినేటర్లుగా ఎంపికైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమకు ఈ అవకాశం కల్పించిన భారతీయ విజ్ఞాన మండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు .విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని,సృజనాత్మక ఆలోచనలను వెలికి తీయడానికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.



# సీఎం చంద్రబాబు పాలనలో ఏపీ మరింత అభివృద్ధి సాధించాలి

## - శ్రీవారి సన్నిధిలో మదనపల్లి తెదేపా నేతల ప్రత్యేక పూజలు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

1995 సెప్టెంబర్ 1న తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజును పురస్కరించుకుని మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీవారి సన్నిధిలో మదనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని,ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించి,ప్రజాసేవకు పునరంకితం కావాలని శ్రీవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి,టిడిపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,పచ్చిపాల రెడ్డి అక్షిత్,టిడిపి మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ్,సూదిళ్ల సుధాకర్,దేవరింటి శ్రీనివాసులు,మండ్యం ప్రభాకర్,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# గండిక్షేత్రం శ్రీవీరాంజనేయ స్వామిని దర్శించుకున్న

## మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు

**వేంపల్లె ప్రజాసీమ:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండిక్షేత్రంలోని శ్రీవీరాంజనేయ స్వామిని, దేవాదాయ ధర్మాదాయశాఖ మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ వెల్లంపల్లి శ్రీనివాసరావు దర్శించుకున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ విశ్వనాథ్ వెల్లడించారు.? ఆలయ అర్చకుడు కేసరిస్వామి వేద ఆశీర్వచనాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి దుశ్శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి స్వామివారిని ప్రార్థించారు. ఆలయ ఛైర్మన్ కల్లూరు వెంకటస్వామి, మాజీ ఛైర్మన్ కావలి కృష్ణతేజ స్వాగతం పలికారు. అనంతరం గండిక్షేత్రంలోని శ్రీవాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. సత్రం పాలకవర్గం సభ్యులు శాలువతో సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గుబ్బ చంద్రశేఖర్, రేపాల శ్రీనివాసరావు, కుప్పం ప్రసాద్, మిట్టా కరుణాకర్, గండి శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం గౌరవాధ్యక్షులు రాయవరం శివరావు, అధ్యక్షులు పచ్చిపులుసు మురళీకిషోర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ భరోసా పథకంతో లబ్ధిదారుల్లో ఆనంద హేళ

## - టిడిపి పెద్దమండ్యం మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ

**పెద్దమండ్యం (ప్రజా సీమ) :**

తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు పెద్దమండ్యం మండలం,వెలిగల్లు పంచాయతీలో మంగళవారం మండల కన్వీనర్ జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ సందర్భంగా జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని,సంక్షేమ పథకాల అమలు పారదర్శంగా అమలు చేస్తున్నామన్నారు.తంబళ్లపల్లి నియోజకవర్గం ఇంచార్జిగా జి.శంకర్ యాదవ్ నియామకం హర్షణీయమని,ఇక నియోజకవర్గంలో అభివృద్ధి సరికొత్త పుంతలు తొక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రామాంజనేయులు,ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప,సర్పంచ్ నటరాజ్ నాయక్,చింటూ,కార్యకర్తలు,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో లబ్ధిదారుల జీవితాలకు భరోసా

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం





**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం పండుగ వాతావరణంలో జరిగింది.మదనపల్లి పట్టణం 9,25,31 వార్డుల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరై లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లను అందించారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పెన్షన్ నగదును అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని,మదనపల్లి నియోజకవర్గానికి ప్రతినెల 22 కోట్ల రూపాయలు పెన్షన్లు అందించడానికి ఖర్చు చేస్తున్నారని,ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడి ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతినెల 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటికి పెన్షన్ నగదును అందించడం జరుగుతుందన్నారు.. సచివాలయ సిబ్బంది,తెలుగుదేశం శ్రేణులు కలిసికట్టుగా ప్రతినెల లబ్ధిదారుల ఇంటికెళ్లి అందించి అవ్వతాతల ముఖంలో ఆనందం చూస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయమ్మ,నవీన్ చౌదరి,రాటకొండ భారతి,గంగారపు రామ్మూర్తి నాయుడు,పెరవలి మధు,బాబు నాయుడు,సోమశేఖర్ నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ రాజ్ కుమార్,కొప్పల హరినాథ్,మాజీ కౌన్సిలర్లు రాధా,పులి మహాలక్ష్మి,జెవి రమణ,జెసిబి మధు,బీదం గురునాథ్ యాదవ్,రవి నాయక్ ,పద్మావతమ్మ,టైలర్ బాబు,బాలమాలి శేఖర్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాధవ సొసైటీ అధ్యక్షుడిగా శ్యామంచల కాంతారావు ఏకగ్రీవ ఎన్నిక

**కలకడ ప్రజాసీమ:**

కలకడ మండలం కోన గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకందారుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మాధవ సొసైటీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల్లో సొసైటీ అధ్యక్షుడిగా శ్యామంచల కాంతారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే వైస్ ప్రెసిడెంట్‌తో పాటు సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల ప్రక్రియను పోలింగ్ ఆఫీసర్ డా. సాదిక్ మరియు స్పెషల్ ఆఫీసర్ డా. పూర్ణిమ పర్యవేక్షించారు.సొసైటీకి సంబంధించిన ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించి, నూతన అధ్యక్షుడు, వైస్ ప్రెసిడెంట్, సభ్యుల ఎన్నికను అధికారికంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శ్యామంచల కాంతారావుకు సొసైటీ సభ్యులు, గొర్రెలు--మేకల పెంపకందారులు, గ్రామస్తులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి, పెంపకందారుల సంక్షేమానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.




# పి. రాయవరం లో గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**పిఠాపురం (ప్రజా సీమ )**

గర్భిణీ మహిళల ఆరోగ్యం, పోషకాహారానికి ప్రాధాన్యతనిస్తూ కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చొరవతో, ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్.**

అందిస్తున్న రూ.1 కోటి సిఎస్ అర్ సహాయంతో కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 2,210 మంది గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లు అందించనున్నారు. ఇందులో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 1,500 మంది గర్భిణీ మహిళలు లబ్ధి పొందనున్నారు.ఇందులో భాగంగా పి. రాయవరం గ్రామానికి చెందిన 13 మంది గర్భిణీ మహిళలకు మంగళవారం పి. రాయవరం గ్రామ సచివాలయంలో న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పి. రాయవరం గ్రామ జనసేన పార్టీ ఇంచార్జ్ మాదేపల్లి పద్మావతి , పి. రాయవరం నీటి సంఘం అధ్యక్షులు కారపురెడ్డి కృష్ణ , పి. రాయవరం జనసేన పార్టీ నాయకులు కారపురెడ్డి వెంకటేష్ పాల్గొని గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు.



ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ సోదరీమణులకు అన్నగా అండగా ఉంటూ, వారి ఆరోగ్యం, సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలను కొనసాగిస్తామని ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వార్డు ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, జనసైనికులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయం సమకూర్చే పంట ఫామ్ ఆయిల్ ఉద్యానవన అధికారి ఏ.జ్యోతి

**పాలకుర్తి మండలం లో నాలుగవ పంట కోత ...**

**రైతుల ఆనందోత్సవం..బండి ప్రమోద్ కుమార్**

**పెరిగిన ఆయిల్ పామ్ గెలల ధర...**

**వరితో పోలిస్తే రైతుకు రెట్టింపు లాభదాయకం..**

పిఠాపురం (ప్రజా సీమ )

పాలకుర్తి మండలం ఈసాలా తక్కలపల్లి 2022-23 సంవత్సరంలో పామాయిల్ నాటి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరం పంట కాపు వచ్చిన ఆయిల్ పామ్ పంట గెలలను రైతులు కడారి విజయ వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం నాలుగవ పంట పెద్దపల్లి లోని తిరుమల ఆయిల్ కంపెనీ వారి సహకారంతో కోత కోశారు. పాలకుర్తి రైతు సోదరులు కూడా ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ సూచన చేశారు. ఒక ఎకరం వరి సాగు చేసే నీటితో 3-4 ఎకరాల ఆయిల్ పామ్ సాగును చేపట్టవచ్చనీ దీనికి ప్రభుత్వం గరిష్ట రాయితీ కూడా అందిస్తుందని అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏవో బండి ప్రమోద్ కుమార్ , రామగుండం హెచ్ ఓ ,ఏ .జ్యోతి, తిరుమల ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ టి. ప్రశాంత్ మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ 420 హామీలపై బీఆర్ఎస్ సమరభేరి

**- బూటకపు ఆరు గ్యారంటీలపై డివిజన్ స్థాయిలో ప్రజా పోరాటం**

**- సెప్టెంబర్ 2 నుంచి కూకట్‌పల్లి నియోజకవర్గంలో వరుస ప్రజా సమావేశాలు**

పిఠాపురం (ప్రజా సీమ )



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో ప్రజా పోరాటానికి సిద్ధమవుతోందని ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా తెలిపారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 2 నుంచి డివిజన్ స్థాయిలో వరుసగా ప్రజా సమావేశాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాలకు కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. మాజీ కార్పొరేటర్ల ఆధ్వర్య ంలో ఆయా డివిజన్లలో సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు తీరుపై ప్రజలకు వివరించనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 2న బోయినపల్లి, 4న బాలానగర్, 5న బేగంపేట, 6న ఫతేనగర్, 7న మూసాపేట్, 8న అల్లాపూర్ డివిజన్లలో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 9న బాలాజీనగర్, కేపీహెచ్‌బీ డివిజన్లను కలిపి సమావేశం, 10న కూకట్‌పల్లి డివిజన్‌లో ప్రజా సమావేశం నిర్వహించనున్నట్లు సతీష్ అరోరా వెల్లడించారు. ఇంటింటికీ 'బాకీ కార్డు'...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీల అమలులో ప్రజలకు జరిగిన నష్టాన్ని వివరించేందుకు ఇంటింటికీ 'బాకీ కార్డులు' చేరేలా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏమిటి? వాటిలో ఎన్ని అమలయ్యాయి? ప్రజలకు ఇంకా ఏమి బాకీ ఉంది? అనే అంశాలను ప్రజలకు వివరించి చైతన్యపరచాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డివిజన్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ, హామీల అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని సతీష్ అరోరా తెలిపారు.

# వినాయక ఉత్సవాలు, నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**మేయర్ కొలగాని శ్రీనివాస్**

పిఠాపురం (ప్రజా సీమ )

వినాయక చవితి ఉత్సవాలు, గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. వినాయక ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, సంబంధిత శాఖల అధికారులతో మేయర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఊరేగింపు మార్గాల్లో రోడ్ల మరమ్మతులు, ప్యాచ్‌వర్క్, ప్రధాన కూడళ్లలో ప్రత్యేక లైటింగ్, భక్తులకు తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, నిమజ్జన ప్రాంతాల్లో బ్యారికేడింగ్, భద్రతా చర్యలను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో అదనపు లైటింగ్ ఏర్పాటు చేసి, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ప్రతి అధికారికి స్పష్టమైన బాధ్యతలు కేటాయించి క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షించాలని మేయర్ ఆదేశించారు. వినాయక మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు మున్సిపల్, పోలీస్, విద్యుత్, పారిశుధ్య, ఇంజనీరింగ్, తాగునీటి విభాగాలు సమష్టిగా పనిచేసి కరీంనగర్‌లో గణేష్ ఉత్సవాలను ఆదర్శవంతంగా నిర్వహించాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, డీఈలు,



# పండుగ వాతావరణం లో జనసేన పార్టీ యువజన విభాగం ఏర్పాటు

**రాజకీయాల్లో మార్పు కోసం జనసేన యువజన విభాగం పని చేస్తుంది**

**175 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ యువజన విభాగం ఆవిష్కరణ ఉత్సవాలు**

**పిఠాపురంలో మీడియాతో మాట్లాడిన రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్**

పిఠాపురం (ప్రజా సీమ )

'జనసేన పార్టీ యువజన విభాగం ఏర్పాటు సెప్టెంబర్ 2వ తేదీ, జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా పండుగ వాతావరణంలో ఆవిష్కారమవుతుంది. రాజకీయాల్లో మార్పు కోసం, వచ్చేతరం ఆలోచనలను సమాజానికి అందించడం కోసం యువజన విభాగం నిబద్ధత తో ...స్తుంది. దేశమే ఫస్ట్ అనే నినాదంతో రాజకీయాల్లో బాధ్యతాయుతమైన యువతను దేశానికి అందజేస్తుంద'ని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ చెప్పారు. సెప్టెంబర్ 2, బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ యువజన విభాగాన్ని పిఠాపురంలో ఆవిష్కరణ చేస్తున్నారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం శ్రీ మనోహర్ స్వయంగా పరిశీలించారు. కార్యక్రమ ప్రాంగణం వద్ద శ్రీ నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ "పిఠాపురంలో జనసేన పార్టీ యువజన విభాగం అంగరంగ వైభవంగా ప్రారంభం కాబోతోంది. ఇందుకు సంబంధించి పార్టీ రూపొందించిన ఏవీతోపాటు ఒక ప్రత్యేక గీతం, ప్రత్యేకమైన లోగోను రేపు పిఠాపురం వేదికగా ఆవిష్కరిస్తాం. బుధవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంటు నియోజకవర్గాలు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యువజన విభాగం ఆవిష్కరణ ఉత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిస్తారు. అన్ని జాగ్రత్తలు తీసుకొని పోలీసుల అనుమతితో బైక్ ర్యాలీలు చేస్తారు. యువజన విభాగం ఏర్పాటు సందర్భంగా పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ ప్రత్యేక సందేశం ఉంటుందని మొదటి ప్రణాళిక వేసుకున్నాం. అయితే కేరళం లో ప్రస్తుతం శ్రీ పవన్ కళ్యాణ్ చికిత్స తీసుకుంటున్న ప్రాంతంలో సాంకేతిక సమస్యలు కారణంగా రేపటి కార్యక్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ సందేశం ఉండకపోవచ్చు. పిఠాపురంలో జరిగే యువజన విభాగం ఆవిష్కరణను 175 నియోజకవర్గాల్లో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లతో ప్రత్యక్ష ప్రసారాలు నిర్వహిస్తున్నాం. యువజన విభాగం ఒక గొప్ప లక్ష్యంతో పని చేస్తుంది. శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో యువత ముందు ఉంటారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ఎక్కువ అవకాశాలు ప్రాధాన్యం, మహిళలకు ప్రాధాన్యం తోనే జనసేన ముందడుగు వేస్తుంది. యువతను పార్టీలోని సంస్థగత నిర్మాణంలోనూ ప్రధాన భాగస్వామ్యం కల్పించాలని శ్రీ పవన్ కళ్యాణ్ ఆలోచిస్తారు. యువతలో గొప్ప స్ఫూర్తి నింపేలా యువజన విభాగం ఎల్లప్పుడూ పని చేస్తుంది" అని చెప్పారు. ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ ఛైర్మన్ శ్రీ తుమ్మల బాబు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే శ్రీ పెండెం దొర బాబు, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ శ్రీ తలాటం సత్య తదితరులు పాల్గొన్నారు.



# CPS విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (OPS) అమలు చేయాలి.

**ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: టీజీజాక్ .**

పిఠాపురం (ప్రజా సీమ )

సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (౦+జుజీూజ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లిజిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన, మహాధర్నా నిర్వహించారు. TGEJAC జిల్లా చైర్మన్ బూరుగు రవికుమార్, సెక్రటరీ జనరల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా TGEJAC జిల్లా చైర్మన్ బూరుగు రవికుమార్ మాట్లాడుతూ, 2004 సెప్టెంబర్ 1 నుంచి నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు జూూ విధానం తీవ్ర అన్యాయం చేస్తోందని అన్నారు. జూూ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్ ఆర్థిక భద్రత దెబ్బతింటోందని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే జూూను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (OPS)ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రధాన డిమాండ్లు:రెండో PRC" 51 శాతం ఫిట్‌మెంట్‌తో తక్షణమే అమలు చేయాలి. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 6 విడతల ణూూలను వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన NEHS (New Employees Health Scheme)ను సమర్థవంతంగా, తక్షణమే అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 12 వేల కోట్ల బిల్లులను ఒకేసారి క్లియర్ చేయాలి. లేదా ప్రతి నెల రూ. 2,000 కోట్ల చొప్పున విడుదల చేసి ఆరు నెలల్లో ఉద్యోగుల బకాయిలను పూర్తిగా చెల్లించాలి. CPS విధానాన్ని రద్దు చేసి OPSను అమలు చేయాలి. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై తక్షణమే స్పందించి చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాలని నాయకులు కోరారు. లేనిపక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, TNGO జిల్లా కార్యదర్శి ఏ. దశరథ రామారావు, షఫీ అహ్మద్, రాజ్‌కుమార్, తిరుపతి, అజహార్, శ్రీనివాస్, శ్రీదేవి, ప్రవీణ్, సాంబశివరావు, కిరణ్‌కుమార్, నక్క తిరుపతి, సురేందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, అన్వార్ భైగ్, మందల రవీందర్‌రెడ్డి, లక్ష్మణబాబు, అశోక్, తిరుపతిరెడ్డి, సేవానాయక్, మధుసూదన్, ప్రవీణ్‌కుమార్, రమేశ్‌నాయక్, స్వాతి, దిల్షాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల నాయకులు, ప్రతినిధులతో పాటు జిల్లా లోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్లు, డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

పిఠాపురం (ప్రజా సీమ )

సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిషేధాజ్ఞలు విధించినట్లు పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-09-2026 నుండి 01-10-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజే సౌండ్స్, డ్రోన్లపై నిషేధాజ్ఞల పొడిగింపు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు అధిక శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధం విధించినట్లు తెలిపారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజలను సమీకరించేందుకు డీజే సౌండ్స్ వినియోగిస్తున్నట్లు గమనించామని పేర్కొన్నారు. అయితే, కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు .మైక్ సెట్ వినియోగానికి సంబంధించి నిర్దిష్ట మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు .ఈ నిషేధాజ్ఞలు కూడా 01-09-2026 నుండి 01-10-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్--2016లోని సెక్షన్ 7(1), సెక్షన్ 22(1)(a) నుండి (f), సెక్షన్ 22(2)(a), (b), సెక్షన్ 22(3), సిటీ పోలీస్ యాక్ట్, 1348 నం. IX ఫసలీ, సెక్షన్ 30, పోలీస్ యాక్ట్--1861 ప్రకారం 01-09-2026 ఉదయం 6.00 గంటల నుండి 01-10-2026 ఉదయం 6.00 గంటల వరకు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కాలంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహిం చరాదని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్ర మాలు నిర్వహించాలంటే ముందుగా సంబం ధిత పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరి గా తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరుతో సంస్థలు, కార్యాలయాలను బలవం తంగా మూసివేయించడం, ఒత్తిడి చేయడం లేదా బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరిం చాలని పోలీస్ కమిషనర్ కోరారు.



ప్రజాసీమ

# నవంబర్ 27న మైసా విడుదల రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్



కథానాయిక రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్నారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేసింది. ఈ చిత్రాన్ని నవంబరు 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ రిలీజ్ డేట్ ప్రకటన సందర్భంగా మేకర్స్ పంచుకున్న క్యాప్షన్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సహజంగానే ఆమె దృఢమైనది.. ఎంచుకున్న మార్గంలో భయం లేనిది.. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. మునుపెన్నడూ చూడని విధంగా 'మైసా' ప్రపంచంలో రష్మికను చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ చిత్ర బృందం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. మునుపెన్నడూ లేని విధంగా రష్మిక ఈ సినిమాలో పూర్తిస్థాయి యాక్షన్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి. రష్మిక కథానాయిక. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. దసరా కానుకగా అక్టోబరు 16న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇటీవలే చిత్ర బృందం స్పష్టం చేసింది.

# కరీనా కపూర్ క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ మరియు టాలెంటెడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'. ప్రముఖ దర్శకురాలు మేఘనా గుల్జార్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో కరీనా కపూర్ ఖాన్ డీసీపీ అజూని కోహ్లీగా, పృథ్వీరాజ్ సుకుమారన్ డీసీపీ రామన్ కుమార్‌గా ప్రత్యర్థి పోలీసు అధికారులుగా కనిపించనున్నారు. చట్టం వర్సెస్ న్యాయం, నకిలీ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన రామన్ కుమార్‌పై మరో పోలీసు అధికారి అజూని కోహ్లీ దర్యాప్తు చేసే తీవ్రమైన సన్నివేశాలతో ట్రైలర్ ఎంతో ఆసక్తికరంగా సాగింది. జంగ్లీ పిక్చర్స్ మరియు పెన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మేఘనా గుల్జార్ యదార్థ ఘటనల ఆధారిత సీరియస్ డ్రామాగా మలిచారు. సస్పెన్స్ మరియు హై-వోల్టేజ్ డ్రామాతో కూడిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 18న విడుదల కానుండగా, ప్రస్తుతం ఈ ట్రైలర్ సినీ వర్గాల్లో భారీ అంచనాలను పెంచేసింది.

# షాలిని పాండే పేరుతో ఫేక్ ఏఐ వీడియో వైరల్.. తీవ్రంగా స్పందించిన 'అర్జున్ రెడ్డి' హీరోయిన్



సోషల్ మీడియా విస్తృతి పెరుగుతున్న కొద్దీ సెలబ్రిటీలకు సంబంధించిన డీప్‌ఫేక్, ఏఐ జనరేటెడ్ కంటెంట్ కూడా ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతోంది. ఇప్పటికే పలువురు సినీ తారలు తమ పేరుతో వైరల్ అయిన మార్ఫింగ్ వీడియోలు, ఫేక్ ఫొటోలపై స్పందించిన విషయం తెలిసిందే. తాజాగా 'అర్జున్ రెడ్డి' ఫేమ్ శాలినీ పాండే కూడా డీప్‌ఫేక్ బారిన పడినట్లు వెల్లడించింది.శాలినీ పాండే పేరుతో సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్‌గా మారడంతో ఆమె దీనిపై స్పందించింది. తన పేరుతో చక్కర్లు కొడుతున్న ఆ వీడియో పూర్తిగా నకిలీదని, ఏఐ టెక్నాలజీని ఉపయోగించి రూపొందించారని ఆమె స్పష్టం చేసింది. అందులో కనిపిస్తున్నది తాను కాదని తేల్చి చెప్పింది.టెక్నాలజీని ఉపయోగించి మహిళలను కించపరిచేలా ఇలాంటి ఫేక్ వీడియోలను రూపొందించడం అత్యంత దారుణమని శాలినీ పాండే ఆవేదన వ్యక్తం చేసింది. తన పేరుతో వైరల్ అవుతున్న వీడియోను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. అలాంటి వీడియోలు కనిపించినప్పుడు వాటిని ఇతరులకు పంపించకుండా, డౌన్‌లోడ్ చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరింది. వీలైనంత త్వరగా ఆ కంటెంట్‌ను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో రిపోర్ట్ చేయాలని సూచించింది. ఫేక్ కంటెంట్‌ను షేర్ చేయడం వల్ల అది మరింత మందికి చేరే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేసింది.సెలబ్రిటీల ముఖాలను ఉపయోగించి అసలు వ్యక్తులకు సంబంధం లేని వీడియోలు, ఫొటోలను రూపొందించడం ఇటీవలి కాలంలో పెద్ద సమస్యగా మారింది. గతంలో రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, శ్రుతిహాసన్, టబు, ఐశ్వర్య రాయ్ బచ్చన్ తదితర హీరోయిన్ల పేర్లతోనూ డీప్‌ఫేక్ కంటెంట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.తాజాగా శాలినీ పాండే ఘటన కూడా అదే కోవలోకి చేరింది. దీంతో సెలబ్రిటీల డిజిటల్ భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. ఏఐ టెక్నాలజీని సృజనాత్మకంగా ఉపయోగించడంతో పాటు దుర్వినియోగం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా, షాలినీ పాండే 2017లో విజయ్ దేవరకొండ సరసన నటించిన 'అర్జున్ రెడ్డి' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రంలో ఆమె నటన, సహజమైన ఎక్స్‌ప్రెషన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత 'మహానటి', '118', 'జయేష్‌భాయ్ జోర్దార్', 'మహారాజ్' వంటి చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.

# మనోజ్ బాజ్‌పేయ్ 'లాస్ట్ మ్యాన్ ఇన్ టవర్' ట్రైలర్ విడుదల!

బాలీవుడ్ విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పేయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'లాస్ట్ మ్యాన్ ఇన్ టవర్'. బోమన్ ఇరానీ, దివ్య దత్తా కీలక పాత్రలు పోషిస్తుండగా.. ఈ సినిమాకు బెన్ రెక్షి దర్శకత్వం వహిస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నటుడు రానా దగ్గుబాటికి చెందిన 'స్పిరిట్ మీడియా' సంస్థ ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. బుకర్ ప్రైజ్ విజేత అరవింద్ అడిగ రచించిన అత్యంత ప్రసిద్ధ బెస్ట్ సెల్లర్ నవల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.ముంబై నగరంలోని విశ్రామ్ సొసైటీలో నివసించే యోగేష్ మిశ్రా (మాస్టర్ జీ) అనే రిటైర్డ్ స్కూల్ టీచర్ చుట్టూ ఈ కథ పూర్తిగా తిరుగుతుంది. నగరంలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా ఒత్తిళ్లు, సొంత అపార్ట్‌మెంట్‌ను కాపాడుకునేందుకు యోగేష్ మిశ్రా చేసే నిశ్శబ్ద పోరాటం ఈ చిత్రంలో ప్రధానాంశం. సొంత సమాజం నుంచే తీవ్ర వ్యతిరేకత ఎదురైనా, తన పట్టు విడవకుండా మాస్టర్ జీ ఎలా నిలబడ్డాడనే అంశం ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తుంది. బలమైన కంటెంట్, అద్భుతమైన నటనకు ప్రాధాన్యత ఉన్న ఈ సినిమాను సెప్టెంబర్ 11వ తేదీన థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

# నటుడు సూరికి తీవ్ర అవమానం.. చొక్కా విప్పేసి మరో వ్యక్తికి ఇచ్చేశారంటూ భావోద్వేగం!

తమిళ సినీ పరిశ్రమలో ఉండే చీకటి కోణాలు ఎప్పుడూ చర్చనీయాంశమవుతూనే ఉంటాయి అన్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రముఖ నటుడు, కమెడియన్ నుంచి హీరోగా మారిన సూరి తాను ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్నాడు. ఒక పెద్ద హీరో చిత్రంలో అతడు నటిస్తున్న సమయంలో జరిగిన ఈ ఘటన ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.ఓ ప్రతిష్టాత్మక చిత్రంలో నటించేందుకు తనను షూటింగ్‌కు పిలిచారని సూరి తెలిపారు. ఆ సినిమాలో ఒక స్టార్ కమెడియన్‌తో కలిసి నటించే సన్నివేశాన్ని తెరకెక్కించారని చెప్పారు. అయితే, ఆ సీన్ షూటింగ్ పూర్తయిన తర్వాత సంబంధిత పెద్ద హీరో, దర్శకుడు కలిసి మానిటర్‌లో అవుట్‌పుట్ పరిశీలించి.. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తాను ధరించిన చొక్కా విప్పేయమని అడిగారని, రికమండేషన్‌పై వచ్చిన మరో వ్యక్తికి ఆ చొక్కాను బలవంతంగా తొడిగారని సూరి వెల్లడించారు. తాను వేసుకున్నది సొంత బట్టలు అయినప్పటికీ, దాన్ని లెక్కచేయకుండా లాక్కొని కాస్ట్యూమ్ వెహికల్‌పైకి విసిరేశారని వాపోయారు. ఒంటిపై కేవలం ఒక టవల్ మాత్రమే చుట్టుకుని, తీవ్రమైన అవమాన భారంతో తన చొక్కా కోసం తాను పడిన వేదన వర్ణనాతీతమని తెలిపారు. తన సినీ ప్రయాణంలో తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఈ ఘటనను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని ఆయన కన్నీటిపర్యంతమయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# గెట్ రెడీ ఫర్ సీక్వెల్.. తరుణ్ భాస్కర్ ENE Repeat టీం క్రేజీ వీడియో

తరుణ్ భాస్కర్ డైరెక్ట్ చేసిన యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ ఈ నగరానికి ఏమైంది. బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రానికి సీక్వెల్ రాబోతుందని తెలిసిందే. ENE Repeat టైటిల్‌తో రాబోతున్న సీక్వెల్‌లో వీఎఫ్ఎక్స్ పార్ట్‌తో చాలా సర్‌ప్రైజ్‌లు ఉండబోతున్నాయట. కాగా ఎప్పుడెప్పుడు కొత్త వార్త వస్తుందా..? అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ అందించారు. సీక్వెల్ షూటింగ్ పూర్తయింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ తరుణ్ భాస్కర్ టీం ఓ వీడియోను షేర్ చేసింది.విడుదలకు ఇంకా రెండు నెలల సమయం ఉంది. ఈ మూవీ ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి వెళ్లిపోయింది. ప్రమోషనల్ కంటెంట్‌ను ప్లాన్ చేసుకునేందుకు సరిపోయేంతగా 2 నెలల సమయం ఉంది. ఫస్ట్ పార్ట్‌లో నటించిన విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను మరోసారి తమ రోల్స్‌లో కనిపించనుండగా.. శ్రీనాథ్ మాగంటి స్థానంలో సుశాంత్‌ను రీప్లేస్ చేశారు. శృజన్ యెరబోలు నిర్మించిన ఈ చిత్రానికి వివేక్ సాగర్ మ్యూజిక్ కంపోజర్‌గా పని చేస్తున్నాడు. ENE Repeat నవంబర్ 19న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# మారెమ్మ ట్రైలర్ విడుదల




మాస్ మహారాజ రవితేజ సోదరుడి తనయుడు మాధవ్ భూపతిరాజు ప్రధాన పాత్రలో తెరకెక్కిన విలేజ్ యాక్షన్ డ్రామా 'మారెమ్మ' ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వచ్చిన టీజర్‌తో సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. ఇప్పుడు ట్రైలర్ ద్వారా కథకు సంబంధించిన మరిన్ని ఆసక్తికర అంశాలను ప్రేక్షకులకు పరిచయం చేసింది. గ్రామీణ నేపథ్యం, దైవ విశ్వాసాలు, మూఢనమ్మకాలు, యాక్షన్ అంశాలను మేళవిస్తూ ఈ సినిమాను తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కథ విషయానికి వస్తే.. ఓ సంక్షోభంలో చిక్కుకున్న గ్రామస్తులు తమ గ్రామ దేవత మరెమ్మ తల్లిపై నమ్మకం పెట్టుకుంటారు. అయితే అమ్మవారికి సంబంధించిన పవిత్రమైన ఎద్దు అనూహ్యంగా కనిపించకుండా పోవడంతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు మొదలవుతాయి. ఆ ఎద్దు అదృశ్యం కావడం వెనుక ఏదో పెద్ద కారణం ఉందని గ్రామస్తులు భావిస్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో యువ కథానాయకుడిపై ఆ ఎద్దును వెతికి తీసుకురావాల్సిన బాధ్యత పడుతుంది. ఎద్దు కోసం అతడు చేసే అన్వేషణ క్రమంలో ఎన్నో ఊహించని పరిణామాలు ఎదురవుతాయి. గ్రామంలో పాతుకుపోయిన నమ్మకాలు, స్థానిక రాజకీయాలు, ఆధిపత్య పోరాటాలు అతడి ప్రయాణాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి. ఈ క్రమంలో హీరో పలు హింసాత్మక సంఘర్షణల్లో చిక్కుకున్నట్లు ట్రైలర్‌లో చూపించారు.అయితే 'మారెమ్మ' కథలో అసలు మిస్టరీ ఏమిటన్నది మాత్రం ట్రైలర్‌లో పూర్తిగా రివీల్ చేయలేదు. పవిత్రమైన ఎద్దు ఎందుకు కనిపించకుండా పోయింది? దాని వెనుక ఎవరి హస్తం ఉంది? హీరో ఎదుర్కొనే సమస్యలకు, గ్రామ దేవత నమ్మకాలకు ఉన్న సంబంధం ఏమిటి? అనే ప్రశ్నలను అలాగే ఉంచుతూ ట్రైలర్‌ను ఆసక్తికరంగా కట్ చేశారు.ముఖ్యంగా గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నాయి. ఉత్కంఠభరితమైన సన్నివేశాలకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత బలాన్ని చేకూర్చింది. సాధారణ విలేజ్ డ్రామాకు భిన్నంగా దైవ విశ్వాసం, గ్రామీణ ఆచారాలు, మిస్టరీ, యాక్షన్ అంశాలను కలిపి కథను నడిపించినట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో దీపా బాలు కథానాయికగా నటించగా.. వికాస్ వశిష్ట, వినోద్ కుమార్, వీఎస్ రూపలక్ష్మి, దయానంద్ రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మంచాల నాగరాజు దర్శకత్వం వహిస్తున్నారు.ట్రైలర్‌తో సినిమాపై మరింత ఆసక్తిని పెంచిన 'మారెమ్మ' సెప్టెంబర్ 10న థియేటర్లలోకి రానుంది. గ్రామీణ నేపథ్యంలోని మిస్టరీ, యాక్షన్ కథలను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ సినిమా ఎలాంటి అనుభూతిని అందిస్తుందో చూడాలి.

# టాక్సిక్‌కు హాఫ్ స్టార్ రేటింగ్

లెటర్ బాక్స్‌లో మహేశ్ బాబు తనయుడు గౌతమ్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కుమారుడు గౌతమ్ ప్రముఖ సోషల్ మీడియా రేటింగ్ యాప్

లెటర్‌బాక్స్ ద్వారా ఇచ్చిన సినిమా రేటింగ్‌లు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. యశ్ హీరోగా నటించిన 'టాక్సిక్' సినిమాకు గౌతమ్ కేవలం హాఫ్ స్టార్ (0.5) ఇవ్వడం, అలాగే తన తండ్రి మహేష్ బాబు సినిమాలకే కాకుండా ఇతర స్టార్ హీరోల చిత్రాలకు ఇచ్చిన రేటింగ్‌లు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గౌతమ్ లెటర్‌బాక్స్ ప్రొఫైల్ ప్రకారం.. అతను ఇప్పటివరకు వివిధ భాషలు మరియు జోనర్లకు చెందిన 400లకు పైగా సినిమాలను వీక్షించినట్లు తెలుస్తోంది. అయితే ఇతరులతో సంబంధం లేకుండా, సినిమాల కంటెంట్‌ను బట్టి స్వతంత్రంగా రేటింగ్‌లు ఇవ్వడం ఈ డిబేట్‌కు ప్రధాన కారణమైంది. తన తండ్రి మహేష్ బాబు నటించిన కల్ట్ క్లాసిక్స్ 'పోకిరి' మరియు '1: నేనొక్కడినే' సినిమాలకు గౌతమ్ 5 నక్షత్రాల రేటింగ్ ఇవ్వగా, 'బ్రహ్మోత్సవం' చిత్రానికి కేవలం 1 స్టార్ మాత్రమే ఇచ్చాడు. అలాగే 'నిజం', 'వంశీ' చిత్రాలకు 2 చొప్పున రేటింగ్ ఇచ్చాడు. కేవలం టాలీవుడ్ మాత్రమే కాకుండా పాన్-ఇండియా మరియు హాలీవుడ్ సినిమాలపై కూడా గౌతమ్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'బాహుబలి 2' చిత్రానికి 5 స్టార్లు ఇవ్వగా, 'పెళ్లిచూపులు', 'సీతారామం' సినిమాలకు 4.5 రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు, యశ్ 'టాక్సిక్' చిత్రంతో పాటు విజయ్ దేవరకొండ 'లైగర్' మూవీకి కూడా అర నక్షత్రం రేటింగ్ ఇవ్వడం విశేషం. ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి 2.5 రేటింగ్ ఇచ్చాడు. ఇక సినిమా కుటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, బంధుప్రీతికి తావు ఇవ్వకుండా సినిమాలోని కంటెంట్ ఆధారంగా నిజాయితీగా రేటింగ్‌లు ఇస్తున్నాడని కొందరు నెటిజన్లు గౌతమ్‌ను ప్రశంసిస్తుంటే, మరికొందరు సెలబ్రిటీ కుటుంబాల నుంచి ఇలాంటి బహిరంగ రేటింగ్‌లు రావడం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సెలబ్రిటీల పిల్లలు అయినంత మాత్రాన వారి వ్యక్తిగత అభిప్రాయాలు, సినిమా రుచి ఇతరులలాగే ఉండటంలో తప్పులేదని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.




# మూడు సినిమాలతో మమిత బైజు హ్యాట్రిక్



'ప్రేమలు'తో ఒక్కసారిగా యూత్ క్రష్‌గా మారిన మమితా బైజు .. ఇప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్‌గా మారింది. తన క్యూట్‌నెస్‌తో కట్టిపడేసే ఈ మలయాళ ముద్దుగుమ్మ.. తాజాగా భారతీయ సినీ చరిత్రలో ఎవరూ సాధించని ఒక అరుదైన మైలురాయి చేరుకుంది. కేవలం 29 రోజుల వ్యవధిలో ఈ అమ్మడు నటించిన మూడు సినిమాలు వరుసగా రూ.200 కోట్లకుపైగా వసూలు చేసి.. హ్యాట్రిక్ కొట్టిన తొలి భారతీయ నటిగా చరిత్ర సృష్టించింది. ఎన్నో వాయిదాల తర్వాత జులై 23న వచ్చిన 'జననాయగన్' విజయాన్ని అందుకుంది. విజయ్ నటించిన చివరి చిత్రం కావడంతో భారీ అంచనాలు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇందులో మమిత.. విజ్జి పాత్రలో ఆకట్టుకుంది. సూర్య కథానాయకుడిగా విశ్వనాథ్ అండ్ సన్స్..: భారీ చిత్రం విడుదలైన కొద్దిరోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.240 కోట్ల గ్రాస్‌తో ఘన విజయం సాధించింది. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాలో మమిత నటన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అల్లరి చేసే పిల్లగా ఆకట్టుకున్న ఆమె.. అమ్మగానూ హృదయానికి హత్తుకునే నటనతో మెప్పించింది. బె÷-లతెహోమ్ కుటుంబ యూనిట్..: నివిన్ పౌలీతో కలిసి మమిత నటించిన ఈ మలయాళ చిత్రం ఆగస్టు 21న విడుదలై సంచలనం విజయం అందుకుంది. ఇప్పటికే రూ.200 కోట్ల మార్క్ దాటి రూ.250 కోట్ల దిశగా దూసుకుపోతోంది. దీన్నే తెలుగులో సెప్టెంబరు 4న విడుదల చేయనున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma